ప్రజాశక్తి
గురువారం 29 ఫిబ్రవరి 2024 5
శ్రీ సత్యసాయి



కమలంలో కొట్లాట..!

◆ పొత్తు పొడవకనే ముఠాల పోరు
◆ హిందూపురం పార్లమెంట్‌కు నేనంటే నేను..



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

టిడిపి, బిజెపికి ఇంకా అధికారిక పొత్తులు కుదరలేదు. ఈ క్రమంలోనే హిందూపురం కమలంలో కొట్లాట మొదలైంది. నేను పోటీ చేస్తానంటే నేను చేస్తానంటూ ముగ్గురు నేతలు పోట్లాడు కుంటున్నారు. ఇటీవల హిందూపురంలో ఇద్దరు నేతలు తాను పోటీ అంటే తాను పోటీ అని ప్రకటనలు చేయడం గమనార్హం. పరిపూర్ణానంద స్వామి వచ్చి తాను పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అక్కడ మోడీ ఇక్కడ తాను అంటూ ప్రకటన చేశారు. అదే సమయంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తాను పోటీలో ఉన్నాని ప్రకటించారు. టిక్కెట్టు ఎవరైనా అడగవచ్చు...తాను స్థానికుడిని, మూడు దశాబ్ధాలుగా పార్టీలో ఉన్నానని తనకే టిక్కెట్టు కావాలని బాహాటంగానే ప్రకటించారు. ఇదిల ఉండగా సత్యకుమార్ తనకే హిందూపురం టిక్కెట్టు అంటూ చెప్పుకుంటున్నారు. ఇలా ముగ్గురు నేతల మధ్య కమలంలో కుమ్ములాట నడుస్తోంది. వాస్తవానికి హిందూపురం పార్లమెంట్ పరిధిలో బిజెపి అంతటి బలం లేదు. టిడిపి పొత్తులో ఇక్కడ పాగా వేసే ప్రయత్నం చేస్తోంది. ఆ పార్టీకి హిందూపురం పార్లమెంట్ పరిధిలో తగినంత బలం లేదు. ఒక్కసారి కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పొత్తులో బిజెపి గెలిచింది. ఆ తరువాత నుంచి గెలుపొందిన దాఖలాల్లేవు. గత పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్రంగా బిజెపి పోటీ చేసింది. ఒక్క శాతం ఓట్లకే పరిమితమైంది. 2019 ఎన్నికల్లో 13,21,086 ఓట్లు పోలయితే బిజెపికి వచ్చిన ఓట్లు 13,805 మాత్రమే. ఇప్పుడు టిడిపి పొత్తులో భాగంగా హిందూపురం నుంచి పోటీ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. అంతకు మునుపు ఎన్నికల్లోనూ బిజెపికి అంతకు మించి ఓట్లు వచ్చిన దాఖలాల్లేవు. మైనార్టీలు అధికంగానున్న ఈ ప్రాంతంలో వారి నుంచి ఏ రకమైన మద్దతు లభిస్తుందన్నది ప్రశ్నార్థకంగా ఉంది.

వెనుకబడిన ప్రాంతాని బిజెపి ఏమి చేసింది ?

కేంద్రంలోని బిజెపి ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏమీ చేయలేదన్న విమర్శలున్నాయి. ఇప్పటికే కేంద్రీయ విశ్వవిద్యాలయంకు నామమాత్రపు నిధులతోనే సరిపెడుతోంది. నాసన్‌ను ఇటీవల ప్రారంభించినా అది మొదటి దశలో మాత్రమే ఉంది.ఇక రైల్వే ప్రాజెక్టుల్లోనూ ఈ ప్రాంతానికి తగినంత ప్రాధాన్యత లేదు. బెల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది. అది ప్రహరీగోడకే పరిమితమైంది. ఇక వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ అదీ లేదు. మొదటి మూడు సంవత్సరాల్లో ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున రూ.150 కోట్లు ఇచ్చి చేతులెత్తేసింది. అప్పటి నుంచి ఒక్క రూపాయి నిధులివ్వలేదు. ఈ రకంగా వెనుకబడిన ప్రాంతానికి నిధులు కేటాయించని బిజెపి వచ్చే ఎన్నికల్లో ఏ రకంగా ప్రజల ముందుకెళుతుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



గడపగడపకు వైసిపి కార్యక్రమంలో భాగంగా చీరలను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు



మహాశివరాత్రి పేరుతో చీరలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

'ఓట్ల'కు ప్రలోభాల ఎర..!

◆ కోడ్...కూయకముందే తాయిలాలు
◆ 'పురం'లో మహిళలకు చీరల పంపిణీ చేస్తున్న ప్రధానపార్టీలు

ప్రజాశక్తి-హిందూపురం

ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు రెండు ప్రధాన పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే కార్యక్రమాలకు తెరలేపారు. ఎన్నికల్లో గెలుపునకు మహిళా ఓట్లే కీలకం కావాడంతో వారిని ప్రసన్నం చేసుకోవాడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా హిందూపురంలో గడప గడపకూ వైసిపి కార్యక్రమం పేరుతో వైసిపి నాయకులు కరపత్రంతో పాటు మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నారు. తామేమి తక్కువ కాదని రంగంలోకి దిగిన టిడిపి నాయకులు మహా శివరాత్రి పండుగ పేరుతో బాలకృష్ణ, వసుంధర ఫొటోలతో కూడిన క్యాలెండర్, చీరలను పంపిణీ చేస్తున్నారు. ఇలా రెండు పార్టీలు ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే తాయిలాల పంపిణీకి తెరలేపారు. ఈ పంపిణీ కార్యక్రమం నోటిఫికేషన్ వచ్చే లోపే పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత మరింత పెద్ద ఎత్తున పంపిణీలకు ఇరు పార్టీల వారు రంగం సిద్ధం చేస్తున్నారు. ఓటుకు రూ.2000 అంతకంటే ఎక్కువ ఇచ్చేందుకు సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇరు పార్టీలు భారీగా నగదును క్షేత్ర స్థాయి వరకు ఇప్పటికే చేర్చినట్లు బహిరంగంగ చర్చించుకుంటున్నారు. దీనికి అదనంగా మందు సీసాల డంప్‌లను గ్రామీణ ప్రాంతాల్లో రహస్యంగా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. టిడిపి ఆవిర్భావం నుంచి హిందూపురంలో ఓటమి ఎరుగని కోటపై ఈ సారి వైసిపి జెండా ఎగరవేయాలని ఏకంగా వైసిపి పార్టీ రాయలసీమ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇప్పటికే రంగంలోకి దిగి గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణం వరకు క్షేత్ర స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేశారు. నాయకులు, కార్యకర్తలతో నేరుగ మాట్లాడి పార్టీ గెలుపునకు ఎలా పని చేయాలనే దానిపై దశానిర్ధేశం చేశారు. ఇక టిడిపి సైతం గెలుపు కోసం అన్ని అస్త్రశస్త్రాలను సిద్ధం చేస్తోంది. నందమూరి బాలకృష్ణ హిందూపురం నుంచి మూడో సారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే కృతనిశ్చయంతో ఉన్నారు. గ్రామ స్థాయి నుంచి వార్డు స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలతో సమావేశాలను ఏర్పాటు చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు అందరితో సెల్ఫీలు దిగుతూ ప్రజల మనసు గెలిచే ప్రయత్నం చేస్తున్నారు. బాలకృష్ణతో పాటు ఆయన భార్య వసుంధర సంక్రాంతి ముగ్గుల పోటీల పేరుతో మహిళా ఓటర్లను ఆకర్షించారు. ఇలా హిందూపురం నియోజకవర్గంలో టిడిపి, వైసిపి ఎవరికి వారు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఈ పంపిణీలపై ఎన్నికల సంఘం స్పందించకుంటే ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యి ఓటుకు విలువ లేకుండా పోతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

2,79,580 మందికి రైతుభరోసా సాయం




రైతు భరోసా, సున్నా వడ్డీ మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు తదితరులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో వైఎస్ఆర్ రైతు భరోసా - పిఎం కిసాన్ పథకం కింద 2,79,580 మందికి లబ్ధి చేకూరినట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా - పిఎంకిసాన్" పథకం వడ్డీ రాయితీ "వైఎస్ఆర్ సున్న వడ్డీ పంట రుణాలు" పథకం కింద సాయాన్ని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల ఖాతాల్లో బుధవారం నాడు జమ చేశారు. పుట్టపర్తి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, అగ్రి బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వైవి.సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ పథకం కింద 2,79,580 మంది రైతులకు రూ.55.94 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. 2023-24 ఏడాది సున్నా వడ్డీ పంట రుణాలు 1,08,260 మంది రైతుల ఖాతాలకు రు.17,81,51,763 జమ అయ్యిందన్నారు. అనంతరం రైతులకు రైతు భరోసా, సున్నా వడ్డీ మెగా చెక్కును అందించారు.

ఆ సచివాలయంలో ఒకే ఒక్కడు

సిబ్బంది విధులకు డుమ్మా ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు



సచివాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

మండలంలోని పలు సచివాలయాల్లో సిబ్బంది తమ విధినిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ తమ సొంతపనులకే పరిమితమయ్యారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. మండలంలోని కొంతమంది సచివాలయ సిబ్బంది తమ విధులకు డుమ్మా కొడుతున్నట్లు తెలుస్తోంది. రూరల్ మండలం బ్రాహ్మణపల్లి సచివాలయంలో 9 మంది సిబ్బంది విధులు నిర్వర్తించాల్సి ఉండగా బుధవారం కేవలం ఒకే ఒక్కరు డిజిటల్ అసిస్టెంట్ మాత్రమే విధుల్లో ఉన్నారు. సచివాలయ ప్రధాన అధికారి పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి డిఎల్‌డిఓ కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. మిగతావారిలో విలేజ్ హెల్త్ అసిస్టెంట్ ఎఎన్ఎం తమ విధుల్లో భాగంగా బత్తలపల్లి ఆసుపత్రికి వెళ్లినట్లు చెప్పారు. అలాగే అసిస్టెంట్ ఇంజనీర్ పెనుగొండ ఈఈ కార్యాలయానికి, వీఆర్వో తహశీల్దార్ కార్యాలయం లో పని నిమిత్తం వెళ్లగా, ఉద్యాన శాఖ సెక్రెటరీ ప్రసూతి సెలవుపై వెళ్లినట్లు సమాచారం. ఎడ్యుకేషన్ సంబంధించి బిఎల్ఓ పనిపై వెళ్లారన్నారు. ప్రతిరోజు సచివాలయంలో మధ్యాహ్నం భోజనం తర్వాత మూడు నుంచి నాలుగు గంటల వరకు గ్రీవెన్స్ స్పందన కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. అలాంటిది ప్రభుత్వ లక్ష్యానికి ఉద్యోగులు తూట్లు పొడుస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. కొందరు ఉద్యోగులు కేవలం ఉదయం మధ్యాహ్నం సమయాల్లో ఎఫ్ఆర్ఎస్ ఫేస్ రీడింగ్ సిస్టం ముందు హాజరై మధ్యాహ్నం భోజనం అనంతరం విధులకు డుమ్మా కొడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది పనితీరును మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై డిఎల్‌డిఓ సూర్యనారాయణను వివరణ కోరగా సచివాలయంలో సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం తన దృష్టికి రాలేదన్నారు. పంచాయతీ సెక్రెటరీ పని నిమిత్తం డి ఎల్ డి ఒ కార్యాలయానికి వచ్చారన్నారు. మిగతా సిబ్బంది పనితీరుపై ఎంపీడీవోను వివరణ అడిగి తెలుసుకుంటామని ఎవరైనా సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నట్లు తెలిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో సిల్క్ హబ్ నందు నిరుద్యోగ యువతకు రెండు నెలలపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు, డిప్యూటీ డైరెక్టర్ శివ రంగ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 16 నుంచి 35 సంవత్సరాల వయసు గల ఎస్సీ లోని నిరుద్యోగ యువతీ యువకులకు ల్యాండ్ సర్వేయర్, ఎలక్ట్రిషన్ కోర్సుల నందు ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రముఖ ప్రైవేటు కంపెనీల నందు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఇంటర్ ఆపైన చదివిన యువతకు ల్యాండ్ సర్వే నందు, పదవ తరగతి ఆ పైన చదివిన యువతకు ఎలక్ట్రిషన్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఎస్సీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9110550779 మరియు 9052901657 గల నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-హిందూపురం



ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్, తదితరులు

రానున్న సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. ఎన్నికల అనంతరం హిందూపురం నియోజక వర్గంతో పాటు మడకశిర, పెనుకొండ నియోజక వర్గాలకు సంబందించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచేందుకు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు కోసం కలెక్టర్, జేసీ, సబ్ కలెక్టర్ రూరల్ మండల పరిధిలో ఉన్న బిట్ ఇంజనీరింగ్ కళాశాలను బుధవారం పరిశీలించారు. గదులలో ఉన్నా సౌకర్యాలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి : టిడిపి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతంకాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బీరేగోపాలక్రిష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని 1,2వ వార్డులలో టీడీపీ పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, శీలామూర్తి, షరీఫ్, జిలకరశీన, గోసలశ్రీరాములు, కరెంట్ అది, మాధవరెడ్డి, బత్తలగంగాధర్, మారుతీస్వామి, బీరేశీన, ఉస్మాన్,వీరయ్య, మాబు, బాబవలి, సోము, ఆనందరెడ్డి, జనసేననాయకులు సూర్యనారాయణ, కొటికి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్తవేస్తే రూ. 500 జరిమానా

కౌన్సిల్ సమావేశంలో తీర్మానం



కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

ప్రజాశక్తి -పెనుకొండ

పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీ, డివైడర్ల మీద చెత్తచెదారం వేస్తే రూ. 500జరిమానా వేస్తున్నట్లు కమిషనర్ వంశీకృష్ణ భార్గవ తెలిపారు. బుధవారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద కౌన్సిల్ సమావేశం మున్సిపల్ ఛైర్మన్ ఉమర్ ఫరూక్‌ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వైస్‌ఛైర్మన్ సునీల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజెండా లోని అంశాలను అధికారులు కౌన్సిల్‌లో చదివి వినిపించారు. అనంతరం కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పూలమార్కెట్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు. 6వ వార్డులో నీటి సమస్యను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. స్పంఇంచిన కమిషనర్, ఛైర్మన్ మాట్లాడుతూ నీరు రాలేదని ప్రజలు చెప్పిన వెంటనే నీటి సమస్యను తీర్చడం జరిగిందన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఉంటే ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. 17వ వార్డు కౌన్సిలర్ నారాయణమ్మ కాలనీ, మహాదేవపల్లి లో నీటి పైపు పగిలి మురుగు నీరు చేసి దుర్వాసన వస్తోందని తెలిపారు. పైపును మరమ్మతు చేయాలని కోరారు. ఛైర్మన్ మాట్లాడుతూ టౌన్‌లో పలు సర్కిళ్లలో రోడ్డు పైన వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వుందని తెలిపారు. ఇప్పటికే 3ట్రాక్టర్ల ద్వారా చెత్తను ఇంటింటా సేకరిస్తున్నామని తెలిపారు. 7ఆటోలు వచ్చాయని మరో ఐదు రోజుల్లో వాటిని కూడా అందుబాటులోకి తెచ్చి 7సచివాలయాల పరిధిలో ఇంటింటా చెత్తను సేకరిస్తామని తెలిపారు.

రాజకీయ పార్టీల సహకారం అవసరం

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఓటర్లలో చైతన్యం కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించి ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి కషి చేయాలని కలెక్టర్ అరుణ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఎన్నికల అంశాలపై వివిధ రాజకీయ పార్టీల పరిధిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్లో దివ్యాంగుల కోసం ర్యాంపులు ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. 80 సంవత్సరాల నిండి నడవలేని వద్ధులకు, 40 శాతం ఉన్న దివ్యాంగుల ఓటర్ల కోసం ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఇంటి వద్ద నుంచే వారు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. 176 రూట్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలలో పేర్లు మార్పులు చేర్పులు చేయాలంటే నియోజకవర్గ ఎన్నికల అధికారి పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల అనుమతితో చర్యలు చేపడతామన్నారు. క్లైమ్‌ల పరిష్కారంలో బిఎల్‌ఒలతోపాటు బూత్ లెవెల్ ఏజెంట్లు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో సుమారు 12 వేల మంది సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. ఎన్నికలకు సంబంధించి మార్చి 2వ తేదీన తిరిగి రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, గంగాధర్, పెద్దన్న, కాంగ్రెస్ నాయకులు పుట్ల గంగాధర్, టిడిపి ప్రతినిధి మనోహర్, జనసేన పార్టీ ప్రతినిధి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ఈత చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

రొద్దం మండలం ఆర్. లోచర్ల గ్రామ రెవెన్యూ పొలంలో కొందరు భూస్వాములు ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈత చెట్లను జెసిపి తో ధ్వంసం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం జిల్లా ఎక్సైజ్ అధికారి సహదేవుడుకు ఇంతియాజ్‌తో పాటు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఈఎస్ వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న సమర్పించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఆర్ లోచర్ల గ్రామ పొలం సర్వే నంబర్ 60-2 లో 201 ఎకరాలు కుంట పోరంబోకు ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఇందులో 20 సంవత్సరాలుగా ఈత చెట్లు, వేప చెట్లు వేలాదిగా ఉన్నాయన్నారు. రొద్దం మండలంలో సుమారు 500 కల్లుగీత కార్మికుల కుటుంబాలు ఈత వనం పై ఆధారపడి కల్లు గీసుకొని జీవిస్తున్నాయన్నారు. అయితే కంచి సముద్రం గ్రామానికి చెందిన కొంతమంది భూస్వాములు స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలతో జెసిపి యంత్రాల ద్వారా ఈత చెట్లను, వేప చెట్లను పూర్తిగా ధ్వంసం చేసి కాల్చి బూడిద చేశారన్నారు. అక్కడ కల్లుగీత కార్మికులు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే కేవలం 500 రూపాయలు జరిమానా విధించి చేతులు దులుపుకున్నారన్నారు. విషయం తెలిసి సిపిఎంతో పాటు ప్రజా సంఘాల నాయకులు ఆ ప్రదేశాల్లో పర్యటించి నిజ నిర్ధారణ చేశామన్నారు. దౌర్జన్యంగా ఈత వనాలను, వేప చెట్లను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన జిల్లా ఎక్సైజ్ అధికారి సహదేవుడు మాట్లాడుతూ ఈత వనాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, సిద్దు, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

చేతివృత్తిదారులను ఆదుకోవాలి

కదిరి అర్బన్ : చేతివృత్తిమీద ఆధారపడి జీవిస్తున్న టైలర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టైలర్ యూనియన్ అధ్యక్షులు తలుపుల సన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ టైలర్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా టైలర్ల తలరాతలు మారలేదని ఆయన అన్నారు. ఎన్నికల్లో హామీలు ఇవ్వడమే తప్ప వాటిని ఆచరించడం లేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న టైలర్లకు షాపులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, ప్రసాద్ రావు, బాబు, సూర్యనారాయణ, సూరి, షామీర్ శైలజమ్మ, భాగ్యమ్మ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

గోరంట్ల : పట్టణంలో ఎస్వీపీఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సిరిగావాండ్లపల్లిలో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భక్తవత్సలం, ఎన్ఎస్ఎస్ పిఒలు బాలమోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంఖారావం సభకు ఏర్పాట్లు

మడకశిర : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం లో జరుగు శంఖారావం సభకు స్థల పరిశీలన కార్యక్రమాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే ఈరన్న, టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ పరిశీలించారు. లోకేష్ చేపట్టిన శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈసందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండురంగప్ప, రవిభూషణ్, అశ్వత్థమప్ప, ఆదినారాయణ,ఉగ్ర నరసింహ, రామాంజనేయులు, హనుమంత గౌడ్, క్రిష్టప్ప, రమేష్, మంజునాథ్, రమేష్, రామప్ప, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉరుసు ఉత్సవాలు

కొత్తచెరువు : కొత్త చెరువులోని హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి 121 మహోత్సవం గురువారం నుంచి మార్చి రెండవ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ మేనేజర్ ఆతాఫూర్ రహిమాన్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందూ ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విఆర్ఏ మృతి

ఓబులదేవర చెరువు : ఓబులదేవర చెరువు 2 విఆర్ఏగా పనిచేస్తున్న తలారి శివప్ప (42) అనారోగ్యంతో మృతి చెందారు. విఆర్ఏ మృతికి తహశీల్దార్, ఆర్ఐ, రెవెన్యూ ఉద్యోగులు సంతాపం తెలిపారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అవగాహన సదస్సు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రియల్ జ్యూస్ ప్రాధాన్యత పై అవగాహన సదస్సును డిపో మేనేజర్ సత్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రియల్ జ్యూస్ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఎంఎస్ ట్రాఫిక్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ ఆటోలు ప్రారంభం

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన చెత్త సేకరణ ఆటోలను మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్లు సాయి గీత, చెరువు భాస్కర్ రెడ్డి, తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపిలో 13 కుటుంబాలు చేరిక

రొద్దం : మండలంలోని నల్లూరు గ్రామం ఎస్సీ కాలనీలో వైసీపీకి చెందిన 13కుటుంబాలు టిడిపిలో చేరాయి. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత ఆధ్వర్యంలో వారు టిడిపిలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ అరాచకాలను చూడలేక ఈ పార్టీలో చేరుతున్నట్లు వాపోయారు.

విగ్రహ ఏర్పాటుకు విరాళం

అమరాపురం : మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎంపిటిసి విరాళం అందజేశారు. ఈ మేరకు ఎంపీటీసీ నాగభూషణం పదివేల రూపాయలను అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణప్ప, చెన్నప్ప, తిప్పేస్వామి, ప్రసాదు, శివకుమార్, సిద్ధప్ప, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

గుడిబండ : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణకుమార్ గుడిబండ కెనరా బ్యాంక్ మేనేజర్ లోక్నాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై కళాజాతా

హిందూపురం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వెంకటేష్ కళాజాత బృందాలతో వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య పియు హిందూపురం, ఇఆర్‌డబ్ల్యూఎస్ భారతి, ముంతాజ్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల కర్తవ్యం



సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో కలిగే విధంగా చూడాలని ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసులు సమిష్టిగా పనిచేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. పాత కేసులపై పురోగతి, మిస్సింగ్ కేసులు తదితర వాటిపై సమీక్ష చేశారు. సమస్యాత్మకమైన పోలీస్ స్టేషన్లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, ఏదైనా సంఘటనలు జరిగిన వెంటనే స్పందించి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు ఎస్‌హెచ్ఓ బహిరంగ ప్రదేశాలలో గస్తీ నిర్వహించాలన్నారు. రౌడీ షీటర్లపై నమోదైన కేసుల విచారణ వేగవంతంగా నిర్వహించి, తగిన సాక్షాదారాలతో సంబంధిత కోర్టులలో అభియోగపత్రాలు దాఖలు చేయాలన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఎన్ విష్ణు, డీఎస్పీలు శ్రీనివాసులు, వాసుదేవన్, కన్జక్షన్, శ్రీలత, బాబ్జి, ఎఆర్ డిఎస్‌పి విజయ్ కుమార్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ శ్రీ హర్ష, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధానాల పట్ల అవగాహన అవసరం

ఎన్నికల విధానాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎన్నికలలో సమయంలోపోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నామని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోలీసులు పాటించాల్సిన విధి విధానాలు, చేపట్టాల్సిన విధుల గురించి బుధవారం పుట్టపర్తి లోని సాయి సాయి ఆ రామం లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీల నుండి సిఐలు, ఎస్ఐలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్



సమావేశంలో మాట్లాడుతున్న సామకోటి

వచ్చే ఎన్నికల్లో కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కురుబసంఘం నాయకులు కోరారు. బుధవారం పుట్టపర్తి సాయి సదన్ అతిథిగృహంలో కురుబ నాయకులు సమావేశమై రాజకీయ అంశాలపై చర్చించారు. ఉమ్మడి జిల్లాలో అధిక సంఖ్యలో కురుబలు ఉన్నారని కురుబల మనోభావాలను గమనించి రానున్న ఎన్నికలలో టిడిపి తో పాటు ఇతర పార్టీలు కూడా కురుబలను గుర్తించి తగిన సముచిత స్థానం రాజకీయంగా కల్పించాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నాలుగు లక్షల మంది కురుబలు ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ఒక ఎంపీ రెండు ఎమ్మెల్యేల సీట్లను కేటాయించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ, కేసాని ఆదినారాయణ, నాయకులు బన్యాల రమేష్, క్రిష్టప్ప, నాగరాజు, బాలు, ప్రసాద్, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

ప్రజాశక్తి - కదిరి టౌన్



ప్రచారంలో పాల్గొన్న మహిళా నాయకులు

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి యశోద దేవి అన్నారు. ఈ మేరకు ఆమె పట్టణంలోని 23వ వార్డులో బుధవారం పర్యటించి వైసీపీ పాలనా వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి ఇనాయత్,పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్,మాజీ కౌన్సిలర్ షౌకత్,అహమ్మద్ అలీ, తెలుగుయువత షేక్‌బాబజాన్, సలాం బీడీ ఇస్మాయిల్, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీ పురోగతితోనే దేశాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న జెవివి జిల్లా కార్యదర్శి హరి

ప్రజాశక్తి - హిందూపురం

సైన్స్ అండ్ టెక్నాలజీలో పురోగతి సాధించినప్పుడే దేశం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని జెవివి కార్యదర్శి డాక్టర్ ఇటి. రాంమ్మూర్తి అన్నారు. బుధవారం లేపాక్షి మండలం కొండురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు కొత్త తరం సృజనాత్మకత ఆలోచనలు వెలికి తీసే ప్రయత్నం నిరంతరం జరుగుతునే ఉండాలన్నారు. విద్యార్థులకు సాంకేతికతతోపాటు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందించడంలో సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మూడనమ్మకాలకు, ఛాందస బావాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోపి, జెవివి నాయకులు రామకృష్ణ, చైతన్య గంగిరెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నారాయణ ఒలింపియాడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ ప్రయోగాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఎజిఎం రమేష్, ప్రిన్సిపాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : జన విజ్ఞాన వేదిక పెనుకొండ జోన్ కమిటీ ఆధ్వర్యంలో సైన్స్‌డే, జెవివి 36 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు నబీ మేజిక్ షో నిర్వహించారు. శాస్త్రీయత దాని ప్రాముఖ్యత, మూఢనమ్మకాల నిర్మూలన గురించి వక్తలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జయప్ప, జెవివి జిల్లా కార్యదర్శి హరి, జోన్ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, లెక్చరర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : మూఢనమ్మకాలు తగ్గాలంటే శాస్త్ర ప్రచారమే సరైన మార్గమని, ఇందుకోసం జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు ప్రతి ఏడాది సైన్స్ చెకుముకి పరీక్షలు, సామాన్య ప్రజానీకంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య పరుస్తోందని జనజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కదిరి మండలం పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జన విజ్ఞాన వేదిక కదిరి శాఖ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నరసారెడ్డి అబ్బురపరిచే ఇంద్రజాల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం సుకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగభూషణం, రమేష్, రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

ధర్మవరంలో పాలేగాళ్ల రాజ్యం : గోనుగుంట్ల

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న గోనుగుంట్ల

ధర్మవరంలో పాలేగాళ్ల రాజ్యం నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. ఈ మేరకు ఆయన తన వ్యక్తిగత కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కలెక్టర్ అరుణ్‌బాబును కలిసి నియోజకవర్గంలోని తాగునీటి సమస్యగురించి విన్నవించామన్నారు. కలెక్టర్ కొంత మేర స్పందించి తాగునీటి బోర్లను రిపేరు చేయించారన్నారు. నియోజకవర్గంలో చాలా బోర్లు, మంచినీటి పథకాల మోటార్లు కాలిపోయాయని అన్నారు. వాటిని తన సొంత ఖర్చులతో బోర్లను రిపేరు చేయించడంతోపాటు కాలిపోయిన మోటార్లను రిపేరు చేయించానన్నారు. ప్రభుత్వంకళ్లు తెరచి ప్రజలకు తాగునీటి అందించేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలలో ధర్మవరం అసెంబ్లీస్థానం నుంచి పోటీచేస్తానని, లక్ష ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నానని ఆయన జోస్యం చెప్పారు. వచ్చే నెల మొదటి వారంలో తాడిమర్రి మండలం నుంచి ప్రచారం ప్రారంభించబోతున్నానన్నారు. ఈ సమావేశంలో నాయకులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, తుంపర్తిపరమేశ్, బోడగలగిరిధర్, దుస్సాక్రిష్ణ, గొట్లూరు చంద్ర, నబీరసూల్, నారాయణస్వామి యాదవ్, చిలకం సూర్యనారాయణరెడ్డి, సరితాలదస్తగిరి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - కదిరి టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న మక్బూల్

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కదిరి వైసిపి సమన్వయ కర్త మక్బూల్ అహ్మద్ అన్నారు. పట్టణంలోని 24వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పర్యటించారు. రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, సాధత్ అలీ ఖాన్, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, నాయకులు పరికి సాధిక్, కో ఆప్షన్ సభ్యులు బాబ్జాన్ , నజీర్ ఖాన్, ఫిరోజ్ ఖాన్ ఆలయ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

టైలర్స్ దినోత్సవం

హిందూపురం : పట్టణంలో స్థానిక టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ ద్వారా కుటుంబ జీవనం సాగిస్తున్న టైలర్ లందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని కేక్ కట్ చేసి, కుట్టు మిషన్ సృష్టికర్త విలియన్ హో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డైమండ్ జబీవుల్లా, జిల్లా కార్యదర్శి రఫిక్, డైరెక్టర్ జాఫర్, కార్యవర్గ సభ్యులు అశ్వర్థ, ఇనాయత్, నాగమణి, హసీనా, రమేష్ రెడ్డి, చాంద్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బత్తలపల్లి : మండల పరిధిలోని బత్తలపల్లి – ధర్మవరం రహదారిపై వేల్పుమడుగు బస్టాప్ వద్ద బుధవారం రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. బత్తలపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు గుడిసెలు వేసుకొని జీవిస్తున్న గంగులప్ప ద్విచక్రవాహనంలో స్టీల్ సామాన్లు అమ్ముకునేందుకు ధర్మవరం వైపు వెళ్లి తిరిగి బత్తలపల్లికి వస్తున్నాడు. ఇదే సమయంలో అనంతపురం నుంచి ధర్మవరం వైపు ద్విచక్రవాహనంలో వస్తున్న అదెప్ప మండలంలోని వేల్పుమరుగు బస్టాప్ వద్ద గంగులప్ప ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో గంగులప్ప పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

చిలమత్తూరు : మండల పరిధిలోని మరవకొత్తపల్లి బీసీ కాలనీ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జగదీష్ (14) బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మరవకొత్తపల్లి విరాట్ ప్యాలెస్ వద్ద ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం సంభవించగా ఆదినారాయణప్ప మంగళవారం రాత్రి అక్కడికక్కడే మతి చెందగా ఆయన మనువడైన జగదీష్ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

రొద్దం : మండలంలోని బూచర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంఎతీ గంగన్న కుమారుడు నాగరాజు (45) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకొన్న టిడిపి పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియలు కోసం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టైలర్ ఆంజనేయులు, మాధవ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో పెనుకొండ విద్యార్థుల ప్రతిభ

పెనుకొండ : ఇంటర్ నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ గురు గ్రామ్ వారు నిర్వహించిన పరీక్షలలో పట్టణంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన 14మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ప్రతిభా విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డు ఉన్న వారందరికీ ఉపాధి పనులు : పీడీ

ఓబుళదేవర చెరువు : జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని డ్వామా పీడీ విజయ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం మండలంలోని మిట్టపల్లి, మామిళ్ళకుంటపల్లి పంచాయతీల పరిధిలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 3100 మంది జాబ్ కార్డు ఉన్నవారు ఉపాధి పనులకు వెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి శ్రీనివాసులు రెడ్డి, ఏపీవో సుధాకర్, ఈసీ ఆంజనేయులు, సాంకేతిక సహాయకులు రాజారెడ్డి, రాజేంద్ర యాదవ్ ,చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

కదిరి టౌన్ : కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కదిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సమర్థవంతంగా నిర్వహించాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బాబయ్య, పాజిల్, సోముశేఖర్, నరసింహ దస్తగిరి, బబ్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

రొద్దం : వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి ఉష శ్రీ చరణ్ అన్నారు. బుధవారం మండలంలో పలు పంచాయతీలలో సమీక్ష సమావేశాలు నిర్వహించిన ఉష శ్రీ చరణ్ కార్యకర్తలు, నాయకులకు పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని బొక్సంపల్లి, కోగిర, కంబాలపల్లి, బూచర్ల, నారానాగేపల్లి, ఎం.కొత్తపల్లి, తాడంగిపల్లి పంచాయతీలో ఆమె పర్యటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, ఎంపీపీ చంద్రశేఖర్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, మారుతి రెడ్డి, మండల కన్వీనర్ తిమ్మయ్య, కలివి శ్రీనివాసులు,ఎన్ నారాయణరెడ్డి, సి నారాయణ రెడ్డి, అక్కులప్ప, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి ఎంపికపై పునరాలోచించండి : టిడిపి

మడకశిర : నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపికపై అధిష్టానం పునరాలోచించాలని తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు కోరారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల కన్వీనర్లు మాట్లాడుతూ అభ్యర్థి సునీల్ కుమార్ ఎంపిక పట్ల పార్టీ అధ్యక్షులు చంద్రబాబు పునరాలోచించాలని కోరారు. లేకపోతే పార్టీకి, పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అగలి జడ్పిటిసి ఉమేష్,పట్టణ అధ్యక్షుడు మనోహర్, గుడిబండ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, రొళ్ల మండల కన్వీనర్ దాసిరెడ్డి, అమరాపురం మండల కన్వీనర్ గణేష్, అగలి మండల కన్వీనర్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న అసమ్మతి నాయకులు

విద్యార్థులకు సైన్స్‌లో మెరుగైన శిక్షణ అందించాలి



ప్రతిభా విద్యార్థులతో డిఇఒ, తదితరులు



ధర్మవరంలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

కొత్తచెరువు : ఉపాధ్యాయులు సైన్స్ లో విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించాలని డీఈవో మీనాక్షి తెలిపారు కొత్తచెరువులోని బాలుర ఉన్నత పాఠశాలలో వ్యవస్థాపక మనస్తత్వం అభివద్ధి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోనివివిధ పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఇఒ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన శిక్షణ తీసుకొని రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి రామకృష్ణ, ఇఎండిపి జిల్లా ఇన్‌ఛార్జి కరీముల్లా, డిఎస్ఒ వెంకటరమణ, వెంకటస్వామి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. స్థానిక శ్రీ విజ్ఞాన్, రెయిన్బో, వశిష్ట , విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలను ఎంఇఒ రమణ తిలకించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెడ్ మస్తాన్ ,జయసింహారెడ్డి ,పిట్టా శివ శంకర్ రెడ్డి, సాహేరాబాను, మార్గానుగుంట్ల ఫక్రుద్దీన్, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఏవో మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : పట్టణంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎజిఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సైన్స్‌డే కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలు ఆకర్షించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులనుఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పెనుకొండ : నేటి విద్యార్థులే రేపటిభారత పౌరులని ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల కరస్పాండెంట్ యు. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ప్రగతి,గ్లోబల్ జెన్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజువాణి, డైరెక్టర్ సాయి శ్రీధర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మడకశిర : మండలంలోని రేకులకుంట ఉన్నత పాఠశాలలో బుధవారం మండల విద్యాశాఖాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు దత్తాత్రేయ విజయభార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని దర్గాపేటలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద రావు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా బాబయ్య స్వామి దర్గా పీఠాదిపతి తాజ్ బాబా కుమారుడు సలా ఉద్దీన్ బాబా, ఎంఇఒలు చంద్ర శేఖర్, సుధాకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నాజియా బేగం, అమీనా, ఫజలే ఖరీం, సుధాకర్, మల్లిఖార్జున, అబ్దుల్ హుస్సేన్, రఫీక్ అహమ్మద్, అశ్వర్థ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మానవాళి అభివృద్ధిలో సైన్స్ పాత్ర ప్రధానమైనదని ఎంఇఒలు చాముండేశ్వరి, సుధాకర్ నాయక్ అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ ఆధ్వర్యంలో ముష్టూరు ప్రాథమికోన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషను స్థానిక వైసిపి నాయకులు ముష్టూరు నరసింహారెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. ఇందులో విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో, సైన్సు ప్రాజెక్టులతో నమూనాలతో పాటు ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు పద్మావతమ్మ, స్వరాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ముష్టూరు హెచ్ఎం నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీలో జాతీయ సైన్స్ డే 2024ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బిఎస్‌వై రెడ్డి మాట్లాడుతూ సైన్స్ సమాజ పురోభివృద్ధికి ఎలా దోహదపడుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్థానిక విశ్వ భారతి పాఠశాలలో కరస్పాండెంట్ సింగారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సింగారెడ్డి, హెడ్మాస్టర్ చంద్రహాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి పట్టణం లోని షిర్డీ సాయి, కే ల్ న్ రూరల్ పరిధిలోని ఎరుకులవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సురేష్, కిరణ్ రమేష్ అధ్యక్షతన బుధవారం జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని పలు కళాశాల, పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కాకతీయ విద్యానికేతన్‌లో కూడా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా రోబోటిక్ ఫైర్ ఫైటర్, చంద్రయాన్ నమూనా, వాటర్ ప్యూరిఫైయర్ హార్ట్ పంపింగ్, గాలిమర నుంచి విద్యుత్ ఉత్పత్తి, సూర్యగ్రహణం జరిగే విధానం తదితర నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పౌండర్ శెట్టిపి రామిరెడ్డి, కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలాజయచంద్రారెడ్డి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాష్, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీసాయిడిగ్రీకళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సం దర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పణికుమార్, అధ్యాపకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు అల్తాఫ్, మేరీ, జితేంద్ర, చంద్రికలు పాల్గొన్నారు. అదేవిదంగా శివానగర్ లోని బ్రిలియంట్ పాఠశాలలో జాతీయసైన్స్ దినోత్సవవేడుకులు నిర్వహించారు. జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మూడనమ్మకాలపై విద్యార్థులకు విన్యాసాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీవీశేషు, ఉపాధ్యాయులు సత్యం, మహేశ్, గోపీ, గంగాధర్, కాశీం తదితరులు పాల్గొన్నారు.